తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
మంగళవారం
10 మార్చి 2026
పేజీలు : 8



## మామిడి రైతులను ఆదుకోండి

# తెగుళ్లతో కుదేలైన తోటలు

- మరింత ప్రియంకానున్న మామిడి..
- నేల రాలుతున్న మామిడి పూత, పిందెలు..
- ఎండ తీవ్రతకు మామిడి పూతకు మరింత నష్టం..
- సస్యరక్షణ చర్యలు చేపట్టిన ఫలితం శూన్యం..





**తుంగతుర్తి మార్చ్ 9 (జనంసాక్షి)**
మామిడి రైతుల ఆశలు ఆవిరవుతున్నాయి ఈ సంవత్సరం మామిడి పూత బాగా పూయటంతో దిగుబడి ఎక్కువగా వస్తుందన్న రైతులకు మామిడి పూత రాలడంతో రైతుల అంచనాలు తలకిందులవుతున్నాయి. నియోజకవర్గంలో మామిడి సాగు వందల ఎకరాల్లో కొనసాగుతుంది, పండ్ల తోటలకు ప్రభుత్వం సబ్సిడీలు ఇస్తుండడంతో ప్రతి ఏటా మామిడి సాగు విస్తీర్ణం పెరుగుతుంది, రైతులు బోర్లు బావుల నీటిపైనే ఆధారపడి అధికంగా పండ్ల తోటలను సాగు చేస్తున్నారు ఫిబ్రవరి మాసంలో వచ్చిన దట్టమైన పొగ మంచు తోపాటు తేనె మంచి పురుగు తో పాటు వివిధ తెగుళ్ల సోకడంతో మామిడి పూత మొత్తం మార్చి మొదటి వారంలోనే పూత దశలో రాలిపోవడంతో ఈనెలుగా మిగిలాయి, ఒకవై పు మామిడి పూతను రక్షించుకునేందుకు ఎన్ని మందులు పిచికారి చేసిన పూతరాలడం మాత్రం ఆగటం లేదని రైతులు వాపోతున్నారు, నియోజకవర్గంలో సుమారు 4 వేలకు పైగా ఎకరాల్లో మామిడి సాగు చేస్తున్నారు ఇంత కష్టపడి మామిడి సాగు చేస్తే పూత దశలో పూత రాలిపోవడంతో రైతులు ఆందోళన చేస్తున్నారు దీంతో తాము పెట్టిన పెట్టుబడి సైతం వస్తుందా అనే అనుమానంతో దిక్కుతోచని స్థితిలో మామిడి రైతులు ఉన్నారు, ఈసారి ఉగాది పచ్చడికి కూడా మామిడి కాయలు దొరకక పచ్చడి సైతం ఖరీదు కానుంది నియోజకవర్గంలోని నూతనకల్ తుంగతుర్తి మద్దిరాల తిరుమలగిరి. మోత్కూరు మండలాల్లో మిగతా 2లో



## 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఐదు కిలోమీటర్ల

# పరుగుపందెం

### హాలియాలో 5కే రన్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**హాలియా, మార్చి 9 జనంసాక్షి:**
హాలియా మున్సిపాలిటీలో ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఐదు కిలోమీటర్ల పరుగుపందెం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గౌనీ రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్లు నకేరేకంటి అన్నపూర్ణ సైదులు, కడమంచి ప్రమీల శ్రీను, చిట్టిప్రోలు శ్రీదేవి కరుణాసాగర్, బొంగరాల యేసు రాజు, మహమ్మద్ గౌహర్ జబీన్ మజహార్, చెరుకుపల్లి ముత్యాలు, పిల్లి చంద్రకళ ఆంజనేయులు, దేపావత్ ప్రసాద్ నాయక్, ఎడవెల్లి మేరి రంజిత్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు కుకుడాల ఆంజనేయులు, గడ్డం రమణయ్య, కాతోజు ఎల్లయ్య చారి, గౌస్, వసంత్ కుమార్, సునీల్, రమేష్, శోభన్, ఉదయ్ తదితరులు హాజరయ్యారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మల్లన్నకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి టౌన్, మార్చు 9 (జనంసాక్షి)**
పట్టణంలోని తారకరామ నగర్ లో నిర్వహించిన శ్రీ మల్లన్న కళ్యాణోత్సవం లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భువనగిరి పట్టణ ప్రజలందరిపై మల్లన్న స్వామి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్ తుమ్మటి పాండు, బర్రె సంగవీ, కర్ణాకర్, సోమయ్య తో



పాటు వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హాలియా మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలి

### హాలియా మున్సిపాలిటీలో సాధారణ మండలి సమావేశం:ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి




3 పేజీలో

## డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉండాలి

- విధులకు హాజరు కాని ముగ్గురు డాక్టర్లు, ముగ్గురు సిబ్బంది సస్పెన్షన్
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ రోగులకు డాక్టర్లు,సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. తనిఖీ సమయంలో బయోమెట్రిక్ హాజరును పరిశీలించగా, మొత్తం 50 మంది బోధనా సిబ్బంది,ఇతర సిబ్బంది విధులకు గైర్హాజరైనట్లు కలెక్టర్ గుర్తించారు. దీనిపై తక్షణమే స్పందించిన కలెక్టర్, సంబంధిత విభాగాల అధిపతుల నుండి వివరణ కోరారు. అందులో 44 మంది సిబ్బందికి సంబంధించి హెచ్ఓడిలు సహేతుకమైన కారణాలను తెలిపారు. మిగిలిన ఆరుగురిలో ముగ్గురు డాక్టర్లు, ముగ్గురు సిస్టర్లు గైర్హాజరీపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ వారిని సస్పెండ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ, రోగులకు అందిస్తున్న పౌష్టికాహారంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలోని డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బంది ఖచ్చితంగా బయోమెట్రిక్ హాజరు పాటించాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆసుపత్రిలో సేవలను మరింత ఉన్నత స్థితిలో తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూసుకోవాలని, అత్యవసర విభాగంలో సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. నూతనంగా నిర్మించిన ఎంసిహెచ్ బ్లాక్ పనులు దాదాపు పూర్తయ్యాయని, ఇది ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ కొత్త బ్లాక్ అందుబాటులోకి మిగతా6లో

# మామిడి రైతులను ఆదుకోండి: తెగుళ్లతో కుదేలైన తోటలు!

ఎక్కువగా మామిడి తోటలు ఉన్నాయి ,రైతులు విరివిగా పూసిన మామిడి పూతను నిలపడం కోసం అనేక రకాల పురుగు మందులు వాడిన ప్రయోజనం లేదు దీంతో రైతు ఒక్కో ఎకరానికి 2500 రూపాయలు పైగా ఖర్చు చేశారు, ఇటీవల జరిగిన వాతావరణ మార్పుల్లో మామిడి పూత రాలి ఈనెలుగా మిగిలిపోతున్నాయి, ఇప్పటికే 30% మామిడి పూత పిందెలు రాలిపోవడంతో రైతులు బావురుమంటున్నారు, మరోవైపు వాతావరణ మార్పులతో మామిడి తోటలకు తెగుళ్ల బెడద నెలకొంది గత 15 రోజులుగా రాత్రి వేళల్లో చలి పగటివేలల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నెలకొని ఉండడంతో తెగుళ్లు సోకి నల్ల తామర పురుగు, విసర్జించే జిగురు లాంటి ద్రవాల వల్ల బూడిద తెగుళ్లతో మామిడి పూతలు పిందెలు రాలిపోతున్నాయి, దీంతో మామిడి గణనీయంగా దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు, ఇదిలా ఉంటే మామిడి తోటలను కౌలు కు తీసుకున్న రైతుల పరిస్థితి మరి దారుణంగా మారింది, కౌలు రైతులు మామిడి పూతకు రాకముందే తోటలను కౌలుకు తీసుకుంటారు ప్రస్తుతం విరివిగా మామిడి పూత పూయడంతో సంతోషపడుతున్న రైతులకు మామిడి పూత పిందెలు రాలిపోవడంతో వాళ్ల పరిస్థితి అధ్వానంగా మారింది, మార్చి ప్రారంభం నుండే ఎండలు దంచి కొట్టడంతో రాబోయే ఏప్రిల్ మాసాల్లో ఉష్ణోగ్రతలు పెరిగి అవకాశం ఉన్నది, ఎండ తీవ్రతకు మామిడి పూత పిందెలు నిలుస్తాయో లేదోనన్న భయం రైతులను వెంటాడుతున్నది. రాలిపోగా మిగిలిన పూత పిందెలను కాపాడుకునేందుకు రైతులు నానా తండాలు పడుతున్నారు. అక్కడక్కడ చెట్లకు మామిడి పిందెలు పూసిన ఎండ తీవ్రతకు నల్ల తామర మచ్చలు ఏర్పడి రాలిపోతున్నాయి,

**ఎల్లబోయిన రాజు**
**(మామిడి రైతు)**



నాకున్న పది ఎకరాల్లో మామిడి తోట సాగు చేస్తున్నాను, కానీ ఇంత పూత, పిందెలు రాలడం నేను ఎప్పుడూ చూడలేదు, మొదట మామిడి చెట్లకు పూత విపరీతంగా కాసింది, రాను రాను పూత, బటాని సైజులో ఉన్న పిందెలు నేల రాలి పోతున్నాయి, ఎన్ని మందులు కొట్టిన లాభం లేకపోయింది, ఇప్పటికే మామిడి తోట పై మూడు లక్షల పైగా ఖర్చు చేశాను, పెట్టిన పెట్టుబడి మొత్తం మట్టిలో కలిసిపోతుందని భయమేస్తుంది.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మామిడి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## పెండింగ్ ఫైళ్ల పరిష్కారమే లక్ష్యం

**గుర్రంపోడు:మార్చి 09 జనం సాక్షి**
గుర్రంపోడ్ మండల అసిస్టెంట్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఏఆర్ఐ)గా చెన్నకేశవులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గత కొంతకాలంగా ఖాళీగా ఉన్న ఈ పోస్టును భర్తీ చేస్తూ జిల్లా యంత్రాంగం ఉత్తర్వులు జారీ చేసింది.గతంలో ఇక్కడ ఏఆర్ఐగా విధులు నిర్వహించిన మహ్మద్ అబ్దుల్ హాకీం ఏసీబీ (ంఅః) అధికారులకు పట్టుబడటంతో అప్పటి నుంచి ఈ స్థానం ఖాళీగా ఉంది. అయితే, జిల్లాలోనే అత్యధికంగా గుర్రంపోడ్ మండలంలో రెవెన్యూ సదస్సు ఫైళ్లు, జనరల్ అప్లికేషన్లు పెండింగ్‌లో ఉండటంతో పాలనాపరమైన ఇబ్బందులు తలెత్తాయి.బదిలీపై నియామకం:ప్రజా సమస్యల పరిష్కారం మరియు ఫైళ్ల క్లియరెన్స్‌ను వేగవంతం చేసేందుకు గానూ, గుడిపల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న చెన్నకేశవులును గుర్రంపోడ్‌కు బదిలీ చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరిస్తానని పేర్కొన్నారు.



## రామడుగు రైతు వేదికలో రైతులకు వ్యవసాయ అవగాహన కార్యక్రమం

**హాలియా, మార్చి 9 జనంసాక్షి:**
రామడుగు రైతు వేదికలో సోమవారం సమగ్ర వ్యవసాయం, నానో ఎరువుల వినియోగం, అనుకూలమైన విత్తన రకాలు, నూనెజాతి పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు శాస్త్రీయ విధానాల్లో వ్యవసాయం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు వివరించారు.సహాయ వ్యవసాయ సంచాలకురాలు ఎం. సరిత మాట్లాడుతూ యూరియా సరైన సమయంలో అందుబాటులో లేకపోతే నానో యూరియాను పిచికారీ చేయడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చని తెలిపారు. అధిక మోతాదులో యూరియా వాడకం వల్ల పురుగులు, తెగుళ్లు పెరగడంతో పాటు నేల, నీరు, వాతావరణం కాలుష్యం చెందే ప్రమాదం ఉందని, దాని ప్రభావం మనుషుల ఆరోగ్యంపై కూడా పడే అవకాశముందని చెప్పారు. అందువల్ల రైతులు నానో ఎరువులను వినియోగించాలని సూచించారు. నానో ఎరువుల వాడకం వల్ల రైతుల ఖర్చు కూడా గణనీయంగా తగ్గుతుందని వివరించారు.అదేవిధంగా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి సంస్థకు చెందిన సహాయ నిర్వాహకుడు ఆర్. సుకేష్ మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులకు విదేశీ దేశాల్లో మంచి డిమాండ్ ఉందని రైతులకు తెలిపారు.మండల వ్యవసాయ అధికారి ఎం. వెంకన్న మాట్లాడుతూ వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలను పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేస్తే రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మజ్జిగపు నర్సిరెడ్డి, ఉపసర్పంచ్ జి. నాగమణి, వ్యవసాయ విస్తరణ అధికారి వి. దుర్గాభవాని, గ్రామ రైతులు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.




## హాలియా మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలి ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

**హాలియా, మార్చి 9 జనంసాక్షి:**
హాలియా మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అధ్యక్షతన సోమవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో సాధారణ మండలి సమావేశం నిర్వహించారు. పట్టణ పరిధిలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందిస్తున్న మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్య కార్యక్రమాలు, త్రాగునీటి సరఫరా, రహదారులు మరియు కాలువల అభివృద్ధి తదితర అంశాలపై విస్తృతంగా చర్చించి పలు తీర్మానాలను ఆమోదించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యుడు కుందూరు జైవీర్ రెడ్డి పాల్గొని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, నిధులను సమర్థవంతంగా వినియోగించి పట్టణాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.ఈ సమావేశంలో మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు కర్నాటి లింగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ అల్లా శ్రీనివాసరెడ్డి, ఉప చైర్మన్ గౌనీ రాజా రమేష్ యాదవ్, రెండో వార్డు సభ్యురాలు నకిరేకంటి అన్నపూర్ణ, నాలుగో వార్డు సభ్యురాలు కడమంచి ప్రమీల, ఐదో వార్డు సభ్యురాలు చిట్టిపోలు శ్రీదేవి, ఆరో వార్డు సభ్యుడు బొంగరాల యేసు రాజు, ఎనిమిదో వార్డు సభ్యురాలు గౌహర్ జబీన్, తొమ్మిదో వార్డు సభ్యుడు చెరుపల్లి ముత్యాలు, పదో వార్డు సభ్యురాలు పిల్లి చంద్రకళ, పదకొండో వార్డు సభ్యుడు డి. ప్రసాద్ బాబు, పన్నెండో వార్డు సభ్యురాలు ఎడవల్లి మేరీ, హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, పట్టణ ప్రముఖులు మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని ప్రజాప్రతినిధులు, అధికారులు తెలిపారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వార్డుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

హుజూర్ నగర్, (జనంసాక్షి):
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హుజూర్ నగర్ పురపాలక సంఘ కార్యాలయ పరిధిలోని 13, 15, 16 వార్డుల్లో సోమవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించామని మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటా చెత్త సేకరణలో ప్రజలు సహకరించాలని, తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు భంగం కలిగే విధంగా చెత్తను రోడ్లపై, మురికి కాలవలో వేయకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి. శ్రీనివాస్, 13వ వార్డు కౌన్సిలర్ చిన్న పంగు సావిత్రి,15వ వార్డు కౌన్సిలర్ ఎన్ . సుజాత,16వ వార్డు కౌన్సిలర్ సిహెచ్ భద్రమ్మ, ఏఈ వినోద్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం.అశోక్ , మెప్మా సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# భువనగిరిలో 5కే రన్‌తో ప్రజా పాలన కార్యక్రమం

**భువనగిరి టౌన్, మార్చు 9 (జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ" కార్యక్రమం భాగంగా సోమవారం భువనగిరి పురపాలక సంఘ పరిధిలోని 4, 11, 16, 17, 35 వార్డుల్లో కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, స్థానిక వార్డు సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 35 వార్డుల్లో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ను సమర్థవంతంగా అమలు చేసి ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.అదేవిధంగా ఉదయం వినాయక చౌరస్తా నుండి పాత బస్టాండ్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు 5కే రన్ కార్యక్రమం నిర్వహించారు. అలాగే 35వ వార్డులో పందుల సమస్యను నివారించేందుకు పందుల పెంపకందారులు తమ పందులను పట్టణ శివారు ప్రాంతాలకు తరలించాలని సూచించారు.








# జాగృతి కళాశాలలో మహిళా అవేర్‌నెస్ కార్యక్రమం

**భువనగిరి టౌన్, మార్చు 9 (జనంసాక్షి)**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫెన్స్ లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమం భువనగిరి పట్టణంలోని జాగృతి కళాశాలలో నిర్వహించారు. మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి చంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, మహిళలకు సమాన హక్కులు కల్పించి వారిని విజయపథంలో నడిపించే పార్టీగా భారతీయ జనతా పార్టీ నిలుస్తుందని అన్నారు. పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం మాట్లాడుతూ మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి సమాజంలో తమ ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు.
సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమంలో గుర్రం రాధా మహిళలకు స్వీయ రక్షణ పద్ధతులపై ప్రదర్శనలు ఇచ్చి అవగాహన కల్పించారు.
ఫోక్ సింగర్ సౌమ్య మహిళల సమస్యలు, విజయాలను పాటల రూపంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు. అలాగే యాదగిరిగుట్టకు చెందిన చిన్నారులు సాంస్కృతిక నృత్యాలతో కార్యక్రమాన్ని అలరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వంగేటి సుచరిత రెడ్డి, బోజినా శారద, బండారు స్వర్ణలత, మహిళా మోర్చా సభ్యులు మొగలుగాని శ్రావణి, కుమ్మరిండ్ల లక్ష్మి, లక్కాకుల మాధవి, చామకూరి చిత్రలేఖ, మందడి లక్ష్మి, యంజాల మల్లిక, పట్నం రోజా, రత్నపురం అక్షయ, శేషత్వం అర్చన, జంగ





వెంకటలక్ష్మి తదితరులు, పెద్ద సంఖ్యలో యువతులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

**○ఎస్ వి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ కోతి సాయి శరణి సంపత్ రెడ్డి**
**○మూడో వార్డ్ కౌన్సిలర్ సులువ నాగలక్ష్మిచంద్రశేఖర్**



**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
పట్టణంలోని మూడో వార్డులో ఎస్వి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాధికఅరుణ్ కుమార్, ఎస్వి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ కోతి సాయిచరణిసంపత్ రెడ్డి, మూడవ వార్డ్ కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి దాదాపు 70 ఏళ్ళు అవుతున్న కూడా ఇప్పటికీ ఆడవారిని వంటింటి పరిమితం చేస్తున్నారని, గాంధీజీ కలలు కన్నా స్వరాజ్యం ఇప్పటికీ రాలేదని, మహిళలు ఆర్థిక, రాజకీయం, విద్య, వ్యాపార రంగాలలో ముందుండాలని ఆడవాళ్ళ పట్ల వివక్షత చూపించడం సరైనది కాదని, ప్రస్తుతం హుజూర్ నగర్ లో విధులు నిర్వహిస్తున్నటువంటి ఎమ్మార్వో కవిత, ఎంపీ ఓ లావణ్య , మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రాధికారుణ్ కుమార్ మహిళలు కావడం గొప్ప విషయం అని ఇదే స్ఫూర్తితో కొనసాగిస్తూ రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మూడుసార్లు నేషనల్ అవార్డు పొందిన మాధవి స్పీచ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మొదటి వార్డ్ కౌన్సిలర్ మోదాల సైదులు కామేశ్వరి, రెండో వార్డ్ కౌన్సిలర్ కోడి ఉపేందర్ జ్యోతి, 4 వార్డ్ కౌన్సిలర్ దొంతిరెడ్డి పద్మ, ఐదో వార్డ్ కౌన్సిలర్ యరగని సుష్మా మురళి, 14వ వార్డ్ కౌన్సిలర్ దగ్గుపాటి కవితబాబురావు, 15వార్డ్ కౌన్సిలర్ నల్గొండ సుజాత శ్రీనాథ్, 22వ వార్డు కౌన్సిలర్ అమరబోయిన సతీష్ ఊహ, అట్లూరి మంజుల హరిబాబు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని 100పడకలుగా మార్చాలి

**○బడ్జెట్లో 40కోట్లు కేటాయించి నూతన భవనం నిర్మించాలి**
**○సిపిఎం జిల్లా నాయకులు మేక అశోక్ రెడ్డి**
**○16నుండి సిపిఎం ఆధ్వర్యంలో నిరవధిక నిరహారదీక్షలు**

**రామన్నపేట, మార్చి 9 (జనంసాక్షి):**
రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలుగా మార్చి రాబోవు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో 40 కోట్ల రూపాయల కేటాయించి నూతన భవనం నిర్మించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జిల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రహదారి బంగ్లాలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 60 సంవత్సరాల క్రితం ఏర్పడిన రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి పాత నియోజకవర్గ కేంద్రంగా సుమారుగా 8 మండలాలకు సేవలు అందించడం జరిగింది. ప్రస్తుతం కనీస సౌకర్యాలు లేక వైద్యం అందని ద్రాక్షలా మారిందని పేదలకు నాణ్యమైన వైద్యం అందడం లేదని అన్నారు. 40 సంవత్సరాల క్రితం నిర్మించిన భవనం కావడంతో పెచ్చులూడి రోగుల మీద పడి ప్రమాదాలకు కారణమవుతున్నాయని, అత్యవసర వైద్య సేవలు అందక అనేకమంది ప్రాణాలు కోల్పోతూన్నారన్నారు.కనీసం ఆధునిక వైద్య పరికరాలు లేక ప్రయివేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. రాబోయే రాష్ట్ర బడ్జెట్ లో 40కోట్ల రూపాయలు కేటాయించి నూతన భవనం నిర్మించాలని కోరారు.

**సిపిఎం ఆధ్వర్యంలో 16 నుండి నిరవధిక నిరాహార దీక్షలు**

ప్రభుత్వ ఆసుపత్రిని 100పడకల ఆసుపత్రిగా మార్చాలని సిపిఎం నిరవదిక నిరహారదీక్ష చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించేదాక దీక్షలు విరమించేది లేదని సిపిఎం చేసే ప్రజా పోరాటానికి మండల ప్రజలు మద్దతుగా నిలబడి కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు రెబ్బాస్ రాములు, టీడీపీ మండల నాయకులు ఫజల్ బేగ్, సిపిఐ మండల నాయకులు రచ్చ యాదగిరి,ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమతు, మండల కమిటి సభ్యులు గొరిగే సోములు,గన్నేబోయిన విజయభాస్కర్, ఎండీ రషీద్, బావండ్లపల్లి బాలరాజు, బోడిగే రజిత,పట్టణ శాఖ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు ఆవనగంటి స్వామి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, దుబ్బాక సర్పంచ్ గట్టు నర్సింహా, పల్లె సత్యం,మేడి గణేష్,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానగొండ రామచంద్రం, శాఖ కార్యదర్శులు గోగు లింగస్వామి, శానగొండ వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# వ్యాస రచన పోటీలో తేజ విద్యార్థుల ప్రతిభ

**కోదాడ, మార్చి 9( జనంసాక్షి):**
ప్రతిష్ఠాత్మకంగా టాటా కంపెనీ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన టాటా బిల్డ్ ఇండియా వ్యాస రచన పోటీలో కోదాడ తేజ విద్యాలయ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. విద్యార్థులకు స్వీయ ఆధారిత భారతదేశాన్ని నిర్మించడానికి నేను చేసే ఐదు పనులు అనే అంశంపై వ్యాసరచన పోటీలు అక్టోబర్ నెలలో నిర్వహించారు. ఈ పోటీలలో పాఠశాలకు చెందిన ధరావత్ నిత్య శ్రీ, రామినేని శ్రీ మనలు ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించారు. ఊటుకూరి గ్రీష్మ , యెర్రంశెట్టి శ్రేష్ఠ ద్వితియ బహుమతి గా వెండి పతకాలు సాధించారు. మామిడి సాయి శ్రీ పాద వల్లభ , షేక్ అఫ్నాన్ తృతీయ స్థానంలో నిలిచి రజత్ పతకాలు సాధించారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో తేజ విద్యాలయ అకడమిక్ ఇంచార్జ్ శ్రీ జోస్ సామ్యూల్ విద్యార్థులకు పతకాలను, ధృవ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమాదేవి విద్యార్థులను అభినందించారు.

# జర్నలిస్టుల ఇండ్ల సమస్యలు పరిష్కరించాలి

**కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన తెలంగాణా జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా**



**భువనగిరి కలెక్టరేట్, మార్చి 9(జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా లోని జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ జిల్లాలోని పలు సమస్యలైన ఇండ్ల స్థలాల సమస్యలను మరియు ఇందిరమ్మ పథకంలో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో టీజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు గట్టి కొప్పుల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గాలి కొండలు గౌడ్,గాలి శ్రీనివాస్ గౌడ్ సోదరులు

**గుర్రంపోడుమార్చి 09(జనంసాక్షి)**



నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన గంగసాని యాదయ్య–పద్మ దంపతుల కుమారుడు రమేష్– ఆశ్రిత ల వివాహ రిసెప్షన్ కార్యక్రమం సోమవారం మండల కేంద్రంలోని గాలి జంగయ్య ఫంక్షన్ హాల్ నందు జరిగినది.ఈ కార్యక్రమానికి గుర్రంపోడు మండల కాంగ్రెస్ నాయకులు గాలి కొండలు గౌడ్,గాలి శ్రీనివాస్ గౌడ్ సోదరులు ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రావుల శ్రీనివాస్ గౌడ్,రావుల ఏడుకొండలు గౌడ్, గౌడ సంఘం గుర్రంపోడు గ్రామ శాఖ అధ్యక్షులు రావుల సైదులు (పుల్లయ్య)గౌడ్,గుర్రంపోడు కల్లు గీత కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు రావుల వెంకటేశ్వర్లు గౌడ్,వరుడి మామ మన తెలంగాణ విలేకరి బైరెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 13న దివ్యాంగుల సామూహిక నిరాహార దీక్ష జయప్రదం చేయండి

## ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్



**రామన్నపేట, మార్చి 9 (జనంసాక్షి):** దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం, పెన్షన్ 6000లకు పెంచాలని డిమాండ్ చేస్తూ దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో మార్చి13న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరగనున్న సామూహిక నిరాహార దీక్షను జయప్రదం చేయాలని ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి మనం ఉపేందర్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కక్కిరేణి, జనంపల్లి గ్రామాలలో గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 27 నెలలు అవుతుంది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వికలాంగుల పెన్షన్ 4016 నుండి 6000 లకు పెంచడంతో పాటు చేయూత పెన్షన్స్ 2016 నుండి 4000 లకు పెంచి, 2023 డిసెంబర్ నెల నుండే అమలు చేస్తామని ప్రకటించారు. కానీ 27 నెలలు అవుతున్న పెన్షన్ పెంపుకోసం ప్రభుత్వం ఆలోచించకపోవడం అంటే చేయూత లబ్ధిదారులను మోసం చేయడమే అని అన్నారు. వికలాంగుల సంక్షేమానికి నిధుల కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తుంది. మార్చి 16 నుండి జరిగే బడ్జెట్ సమావేశాలలో పెన్షన్స్ పెంపుపై ప్రభుత్వం ప్రకటన చేయాలని, బడ్జెట్లో ఐదు శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచెందుకు13న ఇందిరా పార్క్ వద్ద జరగనున్న సామూహిక నిరాహార దీక్షకు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా 17 మండలాల అన్ని గ్రామాల నుండి వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు పున్న శ్రీధర్, కన్నెబోయిన మంగమ్మ , చిల్ల రమాదేవి, చిల్ల గంగాధర్, బిక్షం, గుడిసె ఉత్తరమ్మ, గుడిసె వెంకటమ్మ, గూడపూరి రాములమ్మ, బడే అంజమ్మ, మెడబోయిన రమేష్, సుంకి వెంకటేశం, అక్కినపల్లి మహేష్, వెంకటేశం, ఎండి ఫరీద్, మేడబోయిన ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన డీసీసీ వైస్ ప్రెసిడెంట్ రాఘవరెడ్డి

**భూదాన్ పోచంపల్లి, మార్చి 9 (జనంసాక్షి):** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను డీసీసీ ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి సోమవారం భూదాన్ పోచంపల్లి మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పచ్చిపాల నరసింహకు రూ.56,000, పెరుమాండ్ల విజయ్ కుమార్‌కు రూ.38,000 చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాళ్ళ మహాలక్ష్మి దానయ్య, ఉప సర్పంచ్ బందారపు లక్ష్మయ్య గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయం వద్ద వేలం పాటలు-పెరిగిన అమ్మవారి ఆదాయం



**కనగల్లు, మార్చి 9 (జనంసాక్షి)** మండలంలోని ధర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయం వద్ద నిర్వహించిన వేలంపాటల ద్వారా అమ్మవారి ఆదాయం పెరిగినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి అంబటి నాగిరెడ్డి తెలిపారు. వాహనములకు బొట్టు పెట్టు కునే హక్కు పాటను ధర్వేశిపురం గ్రామవాసి నీలకంఠం వెంకటయ్య 9 లక్షల 5 వేల 116 లకు పాడి దక్కించుకున్నాడు. కొబ్బరి చిప్పలు సేకరించుకునే హక్కుకై పాటను సిద్దిపేట వాసి ఎం కరుణాకర్ 11 లక్షల 20 వేలకు పాడి హెచ్చుదారునిగా నిలిచారు. గంటలు అమ్ముకునే హక్కు ధర్వేశిపురం గ్రామవాసి కడమంచి మల్లయ్య టెండర్ ద్వారా పాటను సొంతం చేసుకున్నాడు. తలనీలాలు, ఒడి బియ్యం, చీరల సేకరణకు సరైన పాట రానందున వాయిదా వేసినట్లు ఈవో తెలిపారు .ఈ కార్యక్రమంలో ధర్వేశిపురం సర్పంచ్ రాయల శేఖర్, పర్వతగిరి సర్పంచ్ నెలగందరాశ ముత్తయ్య, మాజీ చైర్మన్ చీదేటి వెంకట్ రెడ్డి దేవదాయ శాఖ అధికారులు పి ఏడుకొండలు, పూర్ణచందర్, ఆలయ సిబ్బంది జె చంద్రయ్య గౌడ్, కే నాగేశ్వరరావు, కే ఉపేందర్ రెడ్డి, ఆంజనేయులు, జె నాగరాజు, రాజు, నాగరాజు,తెలిపారు.



# అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**మేళ్లచెరువు జనంసాక్షి :** స్థానిక మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీనగర్ కాలనీ, మేళ్లచెరువులో ఉన్న శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి 28వ మహోత్సవ బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు పూజా కార్యక్రమంలో విశ్వక్సేనారాధన, పుణ్యా హవాచనం, రక్షాబంధనం, నవకలశ స్నపనం, అంకురారోపణము, ధ్వజాధివాసము, మంగళాశాసనము జరిగాయి. ఈ కార్యక్రమంలో మై హోమ్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ జూపల్లి రామేశ్వరావు, శ్రీకుమారి దంపతులు, మునగాల రామ్మోహన్ రావు, అరుణ దంపతులు, యన్ శ్రీనివాసరావు అనురాధ దంపతులు, ఉద్యోగులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు. మార్చి 15 (ఆదివారం) వరకు బ్రహ్మోత్సవ పూజ కార్యక్రమాలు జరుగుతాయని, మార్చి 12 (గురువారం)నాడు ఉదయం 11 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం ఘనంగా జరుగుతుందని సంస్థ ప్రెసిడెంట్ వర్క్స్ మరియు యూనిట్ హెడ్ ఎన్.శ్రీనివాసరావు తెలిపారు.

# విద్య మనిషికి జ్ఞానం మాత్రమే కాక ఆర్థిక భద్రత కల్పిస్తుంది

## ఎస్ఎస్సి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన పాఠశాల పూర్వ విద్యార్థి



**తుంగతుర్తి మార్చి 9 (జనంసాక్షి)** విద్య మనిషికి కేవలం జ్ఞానాన్ని మాత్రమే గాక స్థిరమైన ఆర్థిక భద్రత కల్పిస్తుందని పాఠశాల పూర్వ విద్యార్థి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కత్తు రోజు కిరణ్ అన్నారు, సోమవారం మండల పరిధిలోని వెంపటి జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న ఎస్ఎస్సి విద్యార్థులకు హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తన సొంత ఖర్చులతో పరీక్షా సామాగ్రి పంపిణీ చేసి మాట్లాడారు, ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తాను ఈ స్థితిలో ఉండడానికి కారణం ఉపాధ్యాయులు బోధించిన విద్య, క్రమశిక్షణ నన్ను ఈ స్థితికి చేర్చాయని అన్నారు, ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు, పదవ తరగతి లో 530 మార్కులు సాధించిన విద్యార్థులకు వారి పై చదువులకు తన వంతుగా పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని ప్రకటించారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, పి వీరమల్లు, జి సూచిత, ఎం సురేందర్, ప్రేమ్ కుమార్, బాలయ్య, వెంకటేశ్వరరావు, ఏం నరసయ్య, ఎస్ పద్మ, జ్యోతి, ప్రశాంతి తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలి



**హుజూర్ నగర్ రూరల్, మార్చి 9 (జనంసాక్షి):** మండలంలోని గోపాలపురం గ్రామంలో కొలువుదీరిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి నూతన పాలకవర్గం కృషి చేయాలని టిపిసిసి రాష్ట్ర నాయకులు దొంగరి వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశముఖ్, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ లు అన్నారు. సోమవారం శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్, ధర్మకర్తల ప్రమాణస్వీకారం దేవాదాయ,ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించినారు. ప్రమాణస్వీకారం అనంతరం పాలకమండలి సమావేశానికి ముఖ్య అతిథులుగా హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికా అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, దొంగరి వెంకటేశ్వర్లు, అరుణ్ కుమార్ దేశముఖ్,గూడెపు శ్రీనివాసు లు పాల్గొని నూతన పాలకమండలికి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ చైర్మన్ గా వెలిశెట్టి ఆంజనేయులు, ధర్మకర్తలుగా నిడిగోండ అశోక్, చీకూరి శ్రీనివాస్, బండ్ల వెనీకట రాములు, మాసంపల్లి నాగరాజు, రేడపంగు రజితలు ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. ఆలయ చైర్మన్ వెలిశెట్టి ఆంజనేయులు మాట్లాడుతూ నా ప్రమాణ స్వీకార మహోత్సవానికి విచ్చేసిన నాయకులకు, భక్తులకు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీకూరి అంజయ్య,మాజీ సర్పంచ్ శాసనాల నాగ సైదయ్య, మాజీ సర్పంచ్ చీకురి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిగామ వీరబాబు, చీకూరి రామయ్య, కాల్వ పెద్ద వెంకటేశ్వరావు, చీకురి లింగయ్య, నిడిగోండ భూషయ్య, కాసాని వెంకటేశ్వర్లు,రేమిడాల నర్సింహారావు, సిద్దెల పుల్లయ్య, సిద్దెల నాగబిక్షం, యర్రబోలు అనిల్, నందిగామ నర్సింహారావు, కాల్వ హనుమంతరావు, వెలిశెట్టి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**చిలుకూరు, సోమవారం 09(జనంసాక్షి):** మండల కేంద్రంలోని పదో వార్డులో ఐదు లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్డు పనులను సర్పంచ్ కొల్లు పుల్లమ్మ, ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అన్ని వార్డులలో సమస్యలు పరిష్కరిస్తామని సర్పంచ్ తెలిపారు. పనులను నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బెల్లంకొండ నాగయ్య, కార్యదర్శి షరీఫుద్దీన్, కొల్లు నాగయ్య, అలసకాని జనార్ధన్, గ్రామ శాఖ అధ్యక్షులు సొందుమియా, షాకీర్,అఖిలపక్ష నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## వినియోగదారుల మన్ననలను పొందాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
వస్త్ర వ్యాపారంలో నాణ్యత, ప్రమాణాలను పాటించి వినియోగదారుల మన్ననలను పొందాలని తాళ్లఖమ్మంపహాడ్ ఉప సర్పంచ్ మిర్యాల శ్రీధర్ రెడ్డి, చెరుకు మధు అన్నారు.జిల్లా కేంద్రంలోని కవి సాగర్ హాస్పిటల్ సమీపంలో నిర్వాహకులు పగిళ్ల సాయి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీఫ్యాషన్ జోన్ ను వారు ప్రారంభించి మాట్లాడారు.యువత అభిరుచికి తగ్గట్టుగా వివిధ మోడల్స్ అందుబాటులో ఉంచి వ్యాపారంలో రాణించాలని అన్నారు.వినియోగదారుల నమ్మకాన్ని పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం నిర్వాహకులు పగిళ్ల సాయికుమార్ మాట్లాడుతూ మెన్స్ వేర్ కి సంబంధించి అన్ని రకాల మోడల్స్ తమవద్ద లభిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, అశోక్, రవి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్లును నిషేధించండి పర్యావరణాన్ని కాపాడండి

**కనగల్లు, మార్చి 9 (జనంసాక్షి)**
ప్లాస్టిక్లు వస్తువులను పూర్తిగా నిషేధించి పర్యావరణాన్ని కాపాడడంలో ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని తహసిల్దార్ బి పద్మ కోరారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం కనగల్లు పాఠశాల విద్యార్థులచే మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులు వాడటం వలన ప్రజలు రకరకాల రోగులకు గురవుతున్నారని ఇదిలా ఉంటే ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. వ్యాపార దుకాణములలో ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని నిషేధించాలని దుకాణ యజమానులకు తాసిల్దార్ స్వయంగా వారి దగ్గరికి వెళ్లి నోటీసులను ఇచ్చారు. నిబంధనలను ఉల్లంఘించి ప్లాస్టిక్ వాడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నర్సింగ్ మురళీధర్ గౌడ్, ఎస్సై కే రాజీవ్ రెడ్డి, ఎంపీఓ పి సతీష్ కుమార్, ఏ పీ ఓ బి సుధాకర్, పంచాయతీ కార్యదర్శి వీరబాబు, ఈసీ ఎం రమేష్, ఉపాధ్యాయుడు ఆరూరి జానయ్య, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం



కనగల్లు, (నల్గొండ) మార్చి 9 (జనంసాక్షి) సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని జిల్లాఆర్యవైశ్య మహిళ విభాగం అధ్యక్షురాలు, న్యాయవాది నాంపల్లి భాగ్య అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాంపల్లి భాగ్య మాట్లాడుతూ సమాజంలో స్త్రీ తల్లిగా తన పిల్లల భవిష్యత్తు కోసం తపన పడు తుందని. చెల్లిగా రక్తసంబంధీకుల కోసం ఆరాటపడు తుందని కూతురిగా తల్లిదండ్రులు సమాజంలో గౌరవం గా ఉండాలని కోరుకుంటున్నాను పేర్కొన్నారు. ఇంటి ఇల్లాలుగా కుటుంబ బాధ్యతలను చూసుకుంటూ ఎన్ని ఆటుపోట్ల ఎదురైనమనసు నిండా భరిస్తూ సంసార జీవితాన్ని ముందుకు తీసుకెళ్తుందని తెలియజేశారు. మహిళలు విద్య, ఉద్యోగ, రాజకీయ, రంగాలలో రాణించినప్పుడే దేశం మరింత పురోగతి సాధిస్తుందన్నారు.

## హాలియా మున్సిపాలిటీలో రెండో వార్డ్ సమస్యలపై కమిషనర్‌కు వినతి



**హాలియా, మార్చి 9 జనంసాక్షి:**
నల్గొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో ఉన్న పలు సమస్యలపై కాలనీ వాసులు మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కారంపూడి సత్య నారాయణ రాజు, నంద్యాల ముత్యం రెడ్డి, యాదయ్య, మణి, అంజి తదితరులు కాలనీ వాసులతో కలిసి కమిషనర్‌ను కలిసి వార్డులో ఎదురవుతున్న సమస్యలను వివరించారు. వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. నిరుపయంగా పూలమలుపు వద్ద నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్ వల్ల ప్రతిరోజు ద్విచక్ర వాహనాలు ఢీకొని గాయాల పాలవుతున్నారని వెంటనే తొలగించాలని వార్డులో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల మరమ్మతులు వంటి సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు కాలనీ వాసులు తెలిపారు.

## ఉచిత హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్



**కల్లూరు మార్చి 09 (జనంసాక్షి)**
మహిళలను వేధిస్తున్న గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, (సర్వైకల్ క్యాన్సర్) నివారణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కల్లూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో కిశోర బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారించే హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ , మున్సిపల్ కమిషనర్ రామదుర్గా రెడ్డి పలువురు కౌన్సిలర్లు, ప్రభుత్వ వైద్యులతో కలసిప్రారంభించారు. 14 సంవత్సరాల వయస్సు గల బాలిక లందరికీ తల్లిదండ్రులు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ పి వి టీకాను వేయించాలని, తద్వారా గర్భాశయ క్యాన్సర్ నుండి కాపాడుకోవాలని చైర్మన్ సూచించారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోటేశ్వరి, వార్డు కౌన్సిలర్ శ్యామల వైద్యులు డాక్టర్ రమేష్, డాక్టర్ నవ్య కాంత్, తాసిల్దార్ పులిసాంబశివుడు , కొర్ల గూడెం సొసైటీ మాజీ అధ్యక్షులు కీ సర వెంకటేశ్వర రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఆళ్లకుంట నరసింహా రావు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్ లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ దీక్ష ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి

### స్వేరో నాయకులు, కొండగడుపుల ఎల్లయ్య



**తుంగతుర్తి మార్చి 9 (జనంసాక్షి)**
స్వేరో నెట్వర్క్ ఆధ్వర్యంలో ఈనెల 15 మహబూబాబాద్ జిల్లాలోని దంతాలపల్లి మండల కేంద్రంలో నిర్వహించనున్న భీమ్ దీక్ష ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్వేరో సూర్యాపేట జిల్లా నాయకులు కొండగడుపుల ఎల్లయ్య పిలుపునిచ్చారు. సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ.సమాజంలో సామాజిక న్యాయం, సమానత్వం మరియు రాజ్యాంగ విలువలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యఅతిథిగా సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ (ఐపీఎస్, వీఆర్ఎస్)పాల్గొననున్న ఈ కార్యక్రమంలో స్వేరో నాయకులు,యువత, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. భీమ్ దీక్ష ద్వారా సమాజంలో అవగాహన పెంపొందించడమే కాకుండా డా. బాబాసాహెబ్ అంబేద్కర్ తో పాటు మహనీయుల ఆశయాలను ప్రజల్లో విస్తృతంగా చాటాలని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సమాజంలోని ప్రతి వర్గం నుంచి మద్దతు లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



**కొండమల్లేపల్లి, మార్చి 9 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలు ఉదయ, కండె సౌమ్య, కర్నాటి స్వప్న, గుమ్మడవల్లి గీత, పద్మ, ముచ్చర్ల మాధవి, డాక్టర్ ఉషారాణి, లలిత, దివ్య, ఇంద్రవల్లి నాగసంధ్య, ఆర్. రాణి, ఆలంపల్లి పద్మ, పండరి జ్యోతి, బూర్గు సంధ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ ముఖ్య సభ్యులు మాట్లాడుతూ మహిళలను అన్ని రంగాలలో గౌరవించాలని మహిళలే దేశానికి వెన్నెముక అని అన్నారు. అనంతరం మహిళా శక్తిని, సాధనను గుర్తిస్తూ పలు సాంస్కృతిక కార్యక్రమాలు, సన్మానాలు, మహిళా పారాయణాలు నిర్వహించారు. మహిళల కోసం ప్రత్యేక ఆటలు, పాటలు, నృత్యాలు నిర్వహించారు. లింగ సమానత్వం, మహిళా సాధికారతపై అవగాహన సదస్సులు, చర్చా కార్యక్రమాలు చేపట్టారు. వాసవి అమ్మవారి పూజలు, పారాయణాలు నిర్వహించడం వాసవి వనితా క్లబ్ ప్రత్యేకత అని అన్నారు. ఈ కార్యక్రమాలు మహిళలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా వారి విజయాలను జరుపుకునేలా అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు నేలంటీ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మారం వెంకటేశ్వర్లు, కోశాధికారి సముద్రాల మధు, దొడ్డి నగేష్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు సముద్రాల స్వప్న, ప్రధాన కార్యదర్శి వాస నీరజ, కోశాధికారి దొడ్డి రమాదేవి, ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హాలియాలో గిరిజనుల బంజారా భవన్ నిర్మాణానికి బిఆర్ఎస్ ప్రభుత్వమే శ్రీకారం



**హాలియా, మార్చి 9 జనంసాక్షి:**
గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హాలియా పట్టణంలో గిరిజనుల కోసం బంజారా భవన్ నిర్మాణానికి ఎకరం స్థలం కేటాయించి నిధులు మంజూరు చేయడం జరిగిందని నాయకులు పేర్కొన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో ఈ కార్యక్రమం చేపట్టబడిందని తెలిపారు.గిరిజనులకు ప్రత్యేకంగా బంజారా భవన్ ఉండాలనే ఉద్దేశంతో ఆనాటి మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, శాసనసభ్యులు నోముల నర్సింహయ్య, రాష్ట్ర ట్రైకార్ సంస్థ చైర్మన్ రాంచందర్ నాయక్ ఆలోచనల మేరకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ విషయాన్ని శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ రాష్ట్ర గిరిజనాభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ దృష్టికి తీసుకెళ్లగా ఆమె తక్షణమే స్పందించి నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం బంజారా భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది.గిరిజనులు గర్వించుకునే విధంగా వారి చిరకాల కోరిక నెరవేరి బంజారా భవన్ ప్రారంభం కావడం ఆనందకరమని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని గిరిజనులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.



# రాయపట్నం గ్రామ అభివృద్ధి నా ధ్యేయం

## గ్రామ సర్పంచ్ కంచం గోపి

**మధిర, మార్చి 09 (జనంసాక్షి):** మధిర మండల పరిధిలోని రాయపట్నం గ్రామంలో గత కొన్ని నెలలుగా నెలకొన్న పారిశుద్ధ్య త్రాగునీరు ,డ్రైనేజ్ సమస్యల పరిష్కారానికి ఆ గ్రామ సర్పంచ్ కంచం గోపి పంచాయతీ సిబ్బందితో సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నారు. తను సర్పంచిగా గెలిచిన తర్వాత అనేక పారిశుధ్య కార్యక్రమాలను , త్రాగునీటి సమస్యను పరిష్కరించడం జరిగింది. భవిష్యత్తులో రాయపట్నం గ్రామాన్ని మోడల్ విలేజ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కంచం గోపి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ నరేష్ , గ్రామ వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా 5 కే రన్

**చండూరు, మార్చి 09 (జనంసాక్షి)**



ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక (99 డేస్ యాక్షన్ ప్లాన్ ) కార్యక్రమములో భాగంగా సోమవారం చండూరు మున్సిపల్ కేంద్రంలో ని మెయిన్ రోడ్ ఇందిరా గాంధీ విగ్రహం నుండి " 5 కేరన్ " డాక్టర్ కోడి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యంగా ఉంటే అన్ని ఉన్నట్లేనని అందువల్ల ప్రతి ఒక్కరు వారి వారి ఆరోగ్యాలపై దృష్టి సారించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ప్రతినిత్యం ఇంట్లో కాకుండా బయటకు వచ్చి వాకింగ్ లేదా వ్యాయామం చేస్తే ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిల్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, పి. హెచ్.సి సిబ్బంది, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఎం.పీ.డీవో కార్యాలయ సిబ్బంది, సేవాదళ్ నాయకులు,మహిళా సంఘాల సభ్యులు, పట్టణ యువత, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు, మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# భూదాన్ భూములపై అసత్య ప్రచారం ఆపాలి

## మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్.కొయ్యల అచ్యుతరావు



**దమ్మపేట, మార్చి 09 (జనంసాక్షి):** ఖమ్మం జిల్లాలో భూదాన్ భూముల విషయంలో కొంతమంది నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా నిరాధార ఆరోపణలు చేస్తున్నారనీ,ముఖ్యంగా మంత్రి తుమ్మల నాగే శ్వరరావు పేరు లాగుతూ రాజకీయ లాభం పొందాలని ప్రయత్నించడం దురదృష్టకరం అని ప్రస్తుతం అందుబాటు లో ఉన్న రికార్డుల ప్రకారం వెలుగుమట్ల భూదాన్ భూమి మొత్తం 31.07 ఎకరాలు మాత్రమే ఉందనీ,కొందరు చెబుతున్నట్లుగా పెద్ద ఎత్తున భూములు మాయమయ్యాయో, ఆక్రమించబడ్డాయో అనే మాటలకు ఎలాంటి ఆధారాలు లేవనీ. 1955 సంవత్సరంలో భూదాన్ భూములు సేకరించబడి పేదలకు పంపిణీ చేయబడ్డాయి. అప్పటి నుండి ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న వివరాల ప్రకారం ఈ భూమి పరిమాణం 31.07 ఎకరాలుగానే నమోదు అయింది. కానీ ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం నిజాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఏ నాయకుడినైనా, ముఖ్యంగా ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన తుమ్మల నాగేశ్వరరావు పై ఆరోపణలు చేయాలంటే ముందుగా పక్కా ఆధారాలు ఉండాలి. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం అంటే ప్రజలను మభ్యపెట్టడమే. భూదాన్ భూముల విషయంలో నిజాలు బయటకు వస్తున్న ఈ సమయంలో, కొందరు తమ రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఇతరులపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే వాస్తవాలు తెలుసుకోకుండా గొప్ప నాయకుడిపై ఆరోపణలు చేయడం మానేసి, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు కోరారు.

# ఆరోగ్యలక్ష్మి పై అవగాహన సదస్సు

**మధిర, మార్చి 09 (జనంసాక్షి):** మధిర మున్సిపాలిటీ 11వ వార్డ్ నందు 5,6 అంగనవాడి సెంట్రల్ నందు ఐసిడిఎస్ సమక్షంలో 11వ వార్డు కౌన్సిలర్ గద్దల మాధురి సమక్షంలో గర్భిణీ బాలింతలకు స్కూల్ పిల్లలకు తల్లులకు ఐసిడిఎస్ సేవలపై అవగాహన కల్పించడం జరిగింది. గర్భిణీలు బాలింతలు తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి ఒక పూట సంపూర్ణ భోజనం తినవలసిందిగా చెప్పడం జరిగింది. అదేవిధంగా 3-6 సంవత్సరాల పిల్లలను తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపవలసిందిగా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఒగ్గు రాణి, వెంకట కుమారి, అంగన్వాడి వర్కర్ భాగ్యలక్ష్మి ఆశ వర్కర్లు గర్భిణీలు బాలింతలు తల్లులు పాల్గొన్నారు



## మణుగూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో

# ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక

- ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలి
- ప్రతి ఒక్కరూ మొక్క నాటి వాటి సంరక్షణ మన బాధ్యతే

**మణుగూరు, మార్చి 09 (జనంసాక్షి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా నాలుగవ రోజు మణుగూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ టి ప్రసాదరావు పట్టణ పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. సోమవారం మణుగూరు మండలం పూల సెంటర్లో తహాసిల్దార్ అద్దంకి నరేష్, సీఐ పాటి నాగబాబు, ఇన్చార్జి ఎంపీడీవో పల్నాటి వెంకటేశ్వర్లు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు మహిళలు పూల సెం టర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు 2కె రన్ నిర్వహించారు. అనంతరం మణుగూరు మండల తహాసిల్దార్ కార్యాలయ పరిసర ప్రాంతాల్లో చెత్త చెదారం పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ... ప్రతిరోజు ప్రతి ఒక్కరూ మన నిత్య కృత్యాలు ఎలా చేసుకుంటున్నామో అలాగే మన ఇంటిలో చెత్తను మన చుట్టుపక్కల ఉన్న పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

**పరిసరాలు పరిశుభ్రత:**

ప్రభుత్వ కార్యాలయ పరిసరాల్లో పరిశు భ్రతను పాటించడంతోపాటు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దుకాణా దారులు చెత్త ఎక్కడపడితే అక్కడ వేస్తు న్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి. ప్లాస్టిక్ వ్యర్థాల వల్లే పారిశుద్ధ లోపించడమే కాకుండా పర్యావరణ పై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. ప్రజలు బాధ్యతగా తీసుకొని చెత్తను రోడ్డుపై వేయకుండా మున్సిపల్ చెత్తకుండీలో లేదా చెత్త సేకరణ వాహనాల్లో వేయాలని కోరారు.

**మొక్కలు నాటడం:**

మణుగూరు మండలంలో రహదారుల వెంట ఆక్సిజన్ వెలువడే మొక్కలను నాటాలి. ఈ ప్రాంతం వాణిజ్య కేంద్రం కావడం వల్ల దుమ్ము ధూళి ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కల నాటడం అలాగే ప్రతి ఇంటి ఆవరణలో ఆరుబయట మొక్కలు నాటి వాటి సంరక్షణ చేయటం మన బాధ్యతే మనతో పాటు మన చుట్టూ ఉన్న వారికి ఆరోగ్యం తో పాటు ఆహ్లాదంగా ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ ప్రసాద్, తహసిల్దార్ అద్దంకి నరేష్, సీఐ నాగబాబు, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు , డి టీ రామారావు, కుంజ నరసింహారావు. మాధవి, సరిత, రత్నాకర్, మధు, షేక్ రఫీ, మెప్మా మహిళలు, లయన్స్ క్లబ్ సభ్యులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎం.వి పాలెం పంచాయతీ కార్యదర్శిగా

# కిషోర్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

**ఖమ్మం రూరల్, మార్చి 9(జనంసాక్షి ):** ఖమ్మం రూరల్ మండలం లోని ఎం.వి. పాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా కోడూరి. కిషోర్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎం.వి.పాలెం పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న జె.శ్రీలక్ష్మి బదిలీల్లో భాగంగా ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లా కు బదిలీ కాగా ములుగు జిల్లా వాజేడు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కిషోర్ కుమార్ బదిలీ పై ఎం.వి పాలెం పంచాయతీ కార్యదర్శి గా వచ్చారు. ఈ బాధ్యతల స్వీకరణ అనంతరం కార్యదర్శికి సర్పంచ్ వేగినాటి విజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ? గ్రామ ప్రజలు, సర్పంచ్, పంచాయితీ పాలకవర్గ సభ్యులు, సచివాలయ సిబ్బంది, ఉన్నతాధికారులు అందరి సహకారంతో సమన్వయంతో పంచాయతీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, పంచాయితీ పరిధిలో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎడ్లపల్లి వెంకటరామయ్య ,కోల్లపూడి రవి, జక్కంపూడి నాగేశ్వరావు, జక్కంపూడి రంగయ్య, గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ పంగా లాలయ్య, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉండాలి

వస్తే, భవిష్యత్తులో మరిన్ని మెరుగైన వైద్య సేవలను ఎక్కువ మంది రోగులకు అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మాతా శిశు కేంద్రంలో నెలకు సగటున 240 నుండి 300 ప్రసవాలు జరుగుతుండటంపై సిబ్బందిని అభినందించారు. ఎన్ఐసియు సేవలు చాలా బాగున్నాయని సిబ్బందికి కితాబిచ్చారు. మోకాళ్ళ మార్పిడి, తుంటి మార్పిడి వంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలు విజయవంతంగా జరుగుతున్న తీరు పట్ల కలెక్టర్ ప్రశంసించారు. కలెక్టర్ వెంట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. శ్రవణ్ కుమార్, పీడియాట్రిక్ విభాగం ప్రొఫెసర్,హెడ్ డాక్టర్ ఎస్. శ్రీకాంత్ భట్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ జె. మనీషా, డిప్యూటీ సిఎస్ ఆర్ఎంఓలు డాక్టర్ అరుంధతి, బి. జనార్దన్, ఆర్ఎంఓలు డాక్టర్ లక్ష్మణ్, వినయ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.